
మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## నూతన అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 10 ప్రభాతవార్త:** నియోజకవర్గం గట్టు మండల కేంద్రానికి నియామకమైన 108,102 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జెండాఊపి ప్రారంభించారు.ఎంపిపి, జడ్పీటిసిలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ కేటాయించాలంటే గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది.నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ సహకారంతో వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గట్టు మండలం ప్రజల ఆరోగ్యం కోసం ప్రజలు ఆరోగ్యప్రదమైన ఎలాంటి ఇబ్బంది పడకుండా ఏదైనా ప్రమాదానికి గురైతే ఆసుపత్రికి తీసుకెళ్లే విధంగా అంబులెన్స్‌ను కేటాయించడం జరిగింది. ప్రజల ఆరోగ్యం కొరకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్యం అందిస్తూ గ్రామీణ ప్రాంతాలలో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి విజయ్,జడ్పీటిసి బాసుశ్యామల,వైస్‌ఎంపిపి సుమతి, మండల సర్పంచ్‌లు, సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్, వివిధ గ్రామాలసర్పంచ్‌లు, ఎంపిటిసి, మండల కో ఆప్షన్ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బజారి,రామాంజనేయులు, రాము, గోవిందు, వీరేష్‌గౌడ్, తిమ్మప్ప, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, వైద్యులు ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్ల జోష్..!

- ఉమ్మడి జిల్లాలో గురువారానికి 205 ఫామ్స్..
- ముహూర్తాలు, లక్కీ నెంబర్లు చూసుకొని మరీ ఫారాలు సమర్పణ
- ఈనెల 18తో ముగియనున్న గడువు



మహబూబ్‌నగర్‌లో దరఖాస్తు ఫారం అందజేస్తున్న నిర్వాహకుడు అరుణ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు10, ప్రభాతవార్త:** 2023-25 కాలపరిమితిగా నూ తెలంగాణప్రభుత్వం విడుదలచేసిన మద్యం దుకాణాలకు టెండర్లు కొనసా గుతున్నాయి. ఈనెల 4న టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాగా ఈనెల 18న దరఖా స్తుల ప్రక్రియ ముగియనున్నది. ప్రస్తుత గడువు 2021-23 సంవత్సరానికి సం బంధించి నవంబర్ 30తో గడువు ముగియనున్నది. ఈమేరకు నూతన మద్యందు కాణాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం నూతన మద్యం పాలసీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులు ప్రక్రియ మందకొడిగా సాగుతున్నది. అయితే టెండర్‌దారులు సహజంగానే చివరి రెండు తేదీల్లో ఎక్కువగా దరఖాస్తులు వేయడానికి ఆసక్తి కనబరుస్తారు.

**ముహూర్తాలు,తేదీలు చూసుకొని..** రెండేండ్లకాలపరిమితికి నిర్వహించే మద్యం దుకాణాల టెండర్లకు సంబంధించి మద్యం వ్యాపారులు చాలా ఆసక్తి కనబరుస్తారు. దరఖాస్తువేసే వారు ముందుగానే లక్కీనెంబర్లు,మంచి ముహూర్తాలు,మంచి రోజులు,వారాలు చూసుకొని మరీ ఫారాలు సమర్పిస్తారు.వ్యాపారం నిర్వ హించాలనుకునేవారు టెండర్లు వేయాలనుకునేవారు తమ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మరీ దరఖాస్తులు సమర్పించడం విశేషం. అయిదే ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో గురువారానికి 205 దరఖాస్తులు చేసుకోగా, ఒక్క గురువారమే 150 ఫారాలు వేయడం గమనార్హం. అయితే దరఖాస్తులు చివరి రెండు రోజులు అంటే 17,18 తారీఖున ఎక్కువగా టెండర్లు వేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**మద్యం షాపుల్లో రిజర్వేషన్..** ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు కేటాయించిన షాపుల్లో మాత్రం ఆ కేటగిరీలకు చెందిన వారే దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఎస్టీలకు 5శాతం, ఎస్సీలకు 10శాతం, గౌడ్లకు 15శాతం చొప్పున రిజర్వేషన్ అమలు చేస్తూ గతంలో ఉత్తుర్వులు కూడా ఇవ్వడం జరిగింది. వారు దరఖాస్తుతోపాటు కుల ధ్రువీకరణ పత్రం జత చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్‌లో ఎస్టీలకు 3షాపులు, ఎస్సీలకు 10షాపులు, గౌడ్లకు 14 షాపులు కేటాయించారు. మహబూబ్‌నగర్‌లోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు దరఖాస్తు ఫారాలు స్వీకరిస్తున్నారు.

**నాలుగు డివిజన్లు..** ఉమ్మడి జిల్లాలో మొత్తం నాలుగు డివిజన్లు మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్,వనపర్తి,గద్వాల ఉన్నాయి. నారాయణపేట మహబూబ్‌నగర్ డివిజన్‌లో ఉంటుంది. జడ్చర్ల, కోస్గి, మహబూబ్‌నగర్, నారాయణపేట, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, తెలకపల్లి, ఆత్మకూరు, కొత్తకోట, వనపర్తి, అలంపూర్, గద్వాల కలిపి 14 సర్కిళ్లున్నాయి.

---

**ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులకు సంబంధించిన వివరాలు..**

---

| డివిజన్ | టెండర్లు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 109 |
| నాగర్‌కర్నూల్ | 37 |
| జోగులాంబ గద్వాల | 31 |
| వనపర్తి | 20 |
| మొత్తం | 205 |



## వీఆర్‌ఏలు గౌరవప్రదంగా బతకాలని నిర్ణయం..

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్
- 508మంది వీఆర్‌ఏలు వివిధ శాఖలకు కేటాయింపు
- 34మంది జూనియర్ పంచాయతీ సెక్రెటరీల రెగ్యులరైజ్
- గ్రామ రెవెన్యూ సహాయకులకు నియామక ఉత్తర్వులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



వీఆర్‌ఏలకు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే ఆల

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు10, ప్రభాతవార్త:** ఏ రాష్ట్రంలో లేనివిధంగా వీఆర్‌ఏలు గౌరవప్రదంగా బతికేలా సీఎం కేసీఆర్ అవకాశాలు కల్పించారని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో 23వేల మంది వీఆర్‌ఏ కుటుంబాలకు తీపి కబురు అందించిందని, ప్రభుత్వ శాఖల్లో వారికి కేటాయింపులు కల్పించిన ఘనత తమదేనన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో వివిధ శాఖల్లో కేటాయింపులు పొందిన గ్రామ రెవెన్యూ సహాయలకు ఉత్తర్వుల నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు వీఆర్‌ఏలు వెట్టి చాకిరీ చేశారని, వారికి కలిగిన విముక్తి, గౌరవాన్ని చూసి సంతోషం వేస్తుందన్నారు. మహిళా వీఆర్‌ఏలకు దగ్గరలో పోస్టింగులు ఇవ్వాలని , చిన్నపిల్లలు, వివిధ రకాల జబ్బులు పడుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీఆర్‌ఏలు మరింత బాధ్యతతో పని చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో పని చేసిన వీఆర్‌ఏలకు ప్రభుత్వ శాఖల్లో కేటాయింపుల తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాలోనే పోస్టింగులు పొందడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు కాకుంటే ఇవన్నీ సాధ్యమయ్యేవి కాదని మానవీయ కోణంలో ఆలోచించి ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల్లో నియామకం పొందిన మరింత ఉత్సాహంతో పని చేసి ,పోస్టుకు న్యాయం చేసేలా విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 508 మంది వీఆర్‌ఏలు, 61 సంవత్సరాల కన్నా తక్కువ ఉన్నవారి ధ్రువపత్రాలు పరిశీలించి అర్హతల ప్రకారం జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్‌గా నియామక ఉత్తర్వులు అందజేశామన్నారు. అంతేకాకుండా నాలుగు సంవత్సరాలు జూనియర్ పంచాయతీ సెక్రెటరీగా పని చేసిన వారికి రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు సైతం ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 38మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలను విశ్లేషణ చేయగా 34 మందికి రెగ్యులరైజేషన్‌కు ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## స్వతంత్ర వేడుకలకు పూర్తి ఏర్పాట్లు చేయాలి..




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 10 ప్రభాతవార్త :** జిల్లాలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం నూతన ఐడిఓసి సమావేశ హాలులో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అందరు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు రావలసి ఉందని, అంతకంటే ముందుగా ఏర్పాట్లపై అందరు అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించనున్నామని అందుకనుగుణంగా డయాస్, బారికేడింగ్, సీటింగ్ ఏర్పాటుతోపాటు లోపల, వెలుపలికి వెళ్లే దారిని లెవలింగ్ చేయాల్సిందిగా ఆర్అండ్‌బి అధికారికి సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీస్ గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చూడాలినసందిగా అడిషనల్ ఎస్పీకి సూచించారు. పట్టణమంతా శుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్ల వెంట ముళ్ల పొదలను తొలగించాలని, పరేడ్ గ్రౌండ్‌లో వాటరింగ్ చేయాలని, అందరికి త్రాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. పలు రంగుల పూలతో డయాస్ అందంగా అలంకరించాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, ముఖ్య అతిథిగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రసంగం రూపొందించాల్సిందిగా కోరారు. ప్రోటోకాల్ ప్రకారంగా అతథులను ఆహ్వానించాలని, ఇన్విటేషన్ కార్డు రూపొందించాలని, ఓవరాల్‌గా అన్ని శాఖల అధికారులు తమ అప్పగించిన పనులు పూర్తి చేసేలా, వేడుకలు విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని ఆర్డీఓ చంద్రకళకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు విఆర్ఎలను రెగ్యులరైజ్ చేయడం జరిగిందని, శాఖలలో ఉన్న ఖాళీల ప్రకారం వివిధ శాఖలకు నియమించడం చేస్తున్నామన్నారు. ఆఫీస్ సబార్డినేట్, రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, వాచ్‌మెన్, కేటగిరి వారిగా అలాట్ చేయడం జరిగిందని అన్నారు. రేపు మధ్యాహ్నం 2.30 గం.లకు వ్యవసాయశాఖ మంత్రి చేతుల మీదుగా కెఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆర్డర్‌కాపీ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మండలం వారిగా కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారి విద్యార్హత మండలం అన్ని చూసుకోవాలని ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎస్.రవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

## 'కల్తీ' కిక్..

- నారాయణపేట జిల్లాలో విచ్చలవిడిగా కల్తీకల్లు వ్యాపారం
- క్లోరోహైడ్రేట్ కలుపుతున్న మాఫియా
- పట్టించుకోని అధికారులు



**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కల్తీకల్లు కల్లోలం సృష్టిస్తున్నది. ఇప్పటకే జిల్లా వ్యాప్తం గా చాలా వరకు కల్లుతాగి చనిపోయారని ఆరోపణలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా కర్ణాటక ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామాల్లో విచ్చలవిడిగా కల్తీ కల్లు వ్యాపారం సాగుతున్నట్లు సమాచారం. మందు కలుపుతుండడంతో ఒక్కరోజు తాగకుండా ఉన్నా మతిస్థిమితం లేనట్లు వ్యవహరిస్తున్నారు. పక్క రాష్ట్రం నుంచి జిల్లాలోని డిపోలకు చేరుతున్న కల్లుపై అధికారల నిఘా కొరవడింది. దామరగిద్ద, నారాయణపేట, కృష్ణా మండలంలో పెద్ద ఎత్తున్న కర్ణాటక ప్రాంతం వారు కల్లు తాగి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయి. కల్తీ కల్లు వ్యాపారంతో ముఖ్యంగా ఈదులు గీసే గౌడన్నలు కొంత మేర నష్టపోతున్నారు.



ఈదులు లేకున్నా, కల్లు గీయకున్నా కల్తీ కల్లు మాత్రం ఏరులై పారుతున్నది. కృత్రిమ కల్లు పేదల కుటుంబాల్లో కల్లోలం సృష్టిస్తున్నది. కల్తీకల్లుకు బానిసై సమయానికి దొరకకపోతే మతిస్థిమితం లేక రోడ్ల వెంట పిచ్చివారిగా తిరుగుతున్నారని బాధితులు చెబుతున్నారు. కల్తీకల్లు అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారని ఆరోపణలు వినిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్తీ కల్లును అరికట్టాలని సామాన్యులు కోరుతున్నారు.

## వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత తెలంగాణ రాష్ట్రానిది..!

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



సమావేశానికి హజరైన వీఆర్ఎలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఎల్.ఆర్.యు.పిద్వారా సంవత్సరం పాటు తెలంగాణ రాష్ట్రంలోని భూ రికార్డులను శుద్ధి చేసి రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసిన తర్వాత గ్రామ సేవకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా వీ.ఆర్.ఎలను ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించిఆయా ప్రభుత్వ శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియ మొదలు కాగా నాగర్‌కర్నూల్ జిల్లాలో వైభవ్ గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియామక ఉత్తర్వుల జారీ ప్రక్రియకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై వీఆర్ఎలకు నియామక ఉత్తర్వులు అందించారు. జిల్లా కేంద్రంలో నియామక ప్రక్రియ అట్టహాసంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఏమొస్తది, ఎందుకు అడుగుతున్నామని 2001లో చాలామందికి అర్థంకాలేదన్నారు.ఎన్నో ఉద్యమాలు,ఎన్నో అవమానాలు,బాధలు అనుభవించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, అది ఇలాంటి చారిత్రక రోజు కోసమే అని అభివర్ణించారు. వీఆర్ఎలను, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాక నిర్ణయమన్నారు. తెలంగాణలో ఉద్యోగాలు అత్యంత పారదర్శకంగా ఎలాంటి అవకతవకలు లేకుండా, రాజకీయ జోక్యం లేకుండా కేవలం ప్రతిభ ఆధారంగా మాత్రమే లభిస్తాయని తెలియజేశారు. రాష్ట్రంలో 23వేల మంది వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాఖలను కేటాయించి నియామక పత్రాలు అందించారు. ఉద్యోగుల నెలవారి జీవితాల్లో తెలంగాణ నెంబర్ వన్ అన సీఎం కేసీఆర్ వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు నాగర్‌కర్నూల్ జిల్లాలో నియామక ఉత్తర్వులు పొందుతున్న వీఆర్ఎలకు శుభాభివందనములు తెలపారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోను ఏ రాష్ట్రంలో గ్రామ స్థాయి రెవెన్యూ సహాయ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ అందించిన రాష్ట్రం, అది తెలంగాణ రాష్ట్రమేనని అది కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు.

గ్రామ రెవెన్యూ సహాయ కార్యదర్శి జేపీఎస్ కార్యదర్శులు మొత్తం 2500 మంది ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి పీఎస్కే ఆర్డర్ పత్రాలను ప్రభుత్వం అందజేయడమే కాకుండా మన జిల్లాలో 314 మంది చిరు ఉద్యోగులకు నేడు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, డీటీలు, వీఆర్ఎలు తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల శ్రేయస్సే కెసిఆర్ ధ్యేయం..!



అర్చక ఆత్మీయ సమ్మేళన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**భూత్పూర్,ఆగస్టు10 ప్రభాతవార్త:** సమాజంలోని అన్ని వర్గాల శ్రేయస్సే సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కెసిఆర్) ధ్యేయంగా పెట్టుకున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన దేవాదాయ, ధర్మాదాయ అర్చక ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ దూప,దీప నైవేద్యాలకు నోచుకోక తమ ప్రభుత్వం రాకముందు ఎన్నో దేవాలయాలు మూతపడ్డాయని, సిఎం కెసిఆర్ సారథ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాలకు వైభవం కలిగిందని అన్నారు. దేవాలయాల్లో అర్చన చేసే పూజారులు పూట గడవని స్థితిలో కాలాన్ని వెళ్లదీసే వాళ్లని ఇలాంటి అర్చకులకు సీఎం కెసిఆర్ పెద్ద మనస్సుతో నెలకు రూ. 6 వేలు చెల్లించి ఆదుకున్నారని, ప్రస్తుతం వీరి దీన, హీన స్థితిని గమనించి రూ. 10 వేలు చెల్లించేందుకు అంగీకారం తెలిపారని అన్నారు. కెసిఆర్ లాంటి మహోన్నత వ్యక్తి తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నందునే అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఆదుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎంగా మళ్లీ కెసిఆర్ రావాలని అర్చకులు అనునిత్యం దేవాలయాల్లో సీఎం కెసిఆర్ అర్చన చేయాలని కోరారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ముందుచూపుతో నీటి ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు.

రైతుబంధు,రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, డబుల్ బెడ్ ఇళ్లు, గృహలక్ష్మి పథకాలు, వృద్ధాప్య, వికలాంగులు, వితంతువు, ఆసరా పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. దేవాలయాల్లో దీనస్థితిలో కాలాన్ని వెళ్లదీస్తున్న అర్చకుల్ని ఆదుకునేందుకు వారికి భృతిని పెంచారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు ఎంపిపి చైర్మన్ కదిరె శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బాంధవుడు, దీన బాంధవుడు సీఎం కెసిఆర్ అని అభివర్ణించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు వాసుదేవశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్చక స్వాములందరు సీఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ జోషి గోపాలశర్మ మాట్లాడుతూ దేశంలో అర్చకులకు విశిష్ట స్థానం కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని అన్నారు. అర్చక కుటుంబాలు రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ వెంట వెన్నంటి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ముడా డైరెక్టర్ మూస సాయిలు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సత్తూరు నారాయణగౌడ్, వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్, నాయకులు సత్తూరు అశోక్‌గౌడ్, సత్తూరు సురేష్‌గౌడ్, మేకల సత్యనారాయణ, గడ్డం ప్రేమ్, గడ్డం రాములు, అజ్జు జాకీర్, ఆగిరి సత్యం, దేవరకద్ర నియోజకవర్గంలోని వందకు పైగా ఉన్న దేవాలయాల్లో పనిచేసే అర్చకులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో గృహలక్ష్మికి భారీ స్పందన...!!

**2300కు పైగా దరఖాస్తులు**

**మున్సిపల్‌లో 558, ఎంపిపిలో 1743 దరఖాస్తులు**



**భూత్పూర్,ఆగస్టు10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి భూత్పూర్ పట్టణ, గ్రామీణ మహిళల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేద మహిళలకు గృహలక్ష్మి పేరిట ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షల ఆర్థిక సహాయాన్ని అందించే బృహత్తర సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టారు. ఈనెల 8 నుంచి మండలాలు, మున్సిపల్ కార్యాలయాల్లో అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో సంబంధిత కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది అభ్యర్థనలు స్వీకరించే పనుల్లో నిమగ్నమయ్యారు. మూడు రోజులలో భూత్పూర్ మండల, మున్సిపల్ పరిధిలో మొత్తం 2 వేల 300లకు పైగా దరఖాస్తు చేసుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరా జ్‌గౌడ్, ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ మున్నిబేగం, కమిషనర్ నూరుల్ నజీబ్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి




- గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- స్థానిక సంస్థల అభివృద్ధిలో గద్వాల పేరు రావడం ఆనందించదగ్గ విషయం
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని గట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. అన్ని శాఖల అధికారులు మండల పరిధిలోని నివేదికలను సర్వసభ్య సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, ట్రాక్టర్స్, వాటర్ ట్యాంకర్ ఇలా అన్ని విధాలుగా గ్రామాలకు కావలసిన వసతులను కల్పించి గతంలో గత ప్రభుత్వాలు చేయలేని పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అన్ని విధాలా గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేస్తూ దాదాపు అన్ని గ్రామ పంచాయతీలలో వసతులను దాదాపు పూర్తి చేయడం జరిగింది. స్థానిక సంస్థల అభివృద్ధిలో రాష్ట్రంలో గద్వాల పేరు రెండు, మూడు స్థానాల్లో రావడం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు గ్రామంలో అభివృద్ధిలో ప్రజలు ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని అప్పుడే మన గ్రామం ఆదర్శ గ్రామంలో ఏర్పడుతుందని తెలిపారు. వైద్య రంగంలో గట్టు మండలం ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది. సరైన వైద్య సౌకర్యం లేక ఎంతో మంది ప్రాణాలను కోల్పోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో హరీష్‌రావు నేతృత్వంలో గట్టు మండలాలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందిస్తూ గట్టు మండలంలోని గర్భిణీ స్త్రీలకు కాన్పులు చేసే విధంగా అన్ని రకాల వ్యాధులను పరీక్షించే విధంగా చేసే విధంగా వైద్యులు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా గృహలక్ష్మి పథకం, దళితబంధు పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. అన్నిగ్రామ పంచాయతీలలో అర్హులైన లబ్దిదారులను ఎంపికచేసి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ్, జడ్పీటిసి బాసుశ్యామల, వైస్ ఎంపిపి సుమతి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, జడ్పీకో ఆప్షన్ మెంబర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి అధికారులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**వెల్దండ, ఆగస్టు10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ తమ నివేధికలతో సకాలంలో హజరు కావాలన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయానికి విరాళం

**వెల్దండ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామంలోనూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయులు చెన్నోజు రవీంద్రాచారి రూ.11,116లను సర్పంచ్ అంజి నాయక్‌కు అందించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కుప్పగండ్లలో చోరీ

**వెల్దండ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన జిల్లెల్ల శ్రీధర్‌కు చెందిన పాలు పిండే, యంత్రాలు దేశం రాంరెడ్డికి చెందిన ట్రాక్టర్ నాగుళ్లు, కొనుగొరి జంగయ్య ట్రాక్టర్ బ్యాటరీలు బుధవారం అర్ధరాత్రి చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. వ్యవసాయ పొలంలో ఉన్న వ్యవసాయ పనిముట్లు, పాలు పిండే యంత్రాలు, బ్యాటరీలవిలువ సుమారు రూ.1లక్ష వరకు ఉంటుందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు పరామర్శ



భౌతికం కాయానికి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ యువనేత కిశోర్

**అలంపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామ మాజీ సర్పంచ్ శివశంకర్ అకాల మరణం చెందారు. విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి భౌతికం కాయానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శేషన్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, ఆనంద్, ఆంజనేయులు, వెంకటేష్ ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పెన్నుల వితరణ



పాఠశాల విద్యార్థులకు పెన్నులు అందజేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేష్

**ఉప్పునుంతల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న గాజుల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ఆ పాఠశాలలో ప్రతి విద్యార్థికి పెన్ను, పెన్సిళ్ల అందజేశారు. అనంతరం విద్యార్థులు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణ, జానకిరాములు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం



సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేదల పాలిటవరమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రానికి సడమోని వెంకటేష్ రూ.36 వేలు, గొడుగు శ్రీనివాస్ రూ.25వేల చెక్కులను గురువారం బాధిత కుటుంబ సభ్యులు సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్, వార్డు సభ్యులు వై.కృష్ణారెడ్డి, నాయకులు మట్ట నిరంజన్‌గౌడ్, ఆనంద్, దేవేందర్, నాగయ్య, శేఖర్, వెంకటేష్ ముదిరాజ్ ఉన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఎఎన్ఎంల నిరసన



నిరసన తెలుపుతున్న ఎఎన్ఎంలు

**వెల్దండ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రిలో 2వ ఎఎన్ఎంలుగా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం వద్దం ఎఎన్ఎంలు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఎఎన్ఎంల పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు తిరుపతమ్మ, పద్మ, పద్మావతి, బాలమణి, అలివేలు తదితరులు ఉన్నారు.

## యుటీఎఫ్ జెండా ఆవిష్కరణ

**వనపర్తి టౌన్, ఆగస్టు10, ప్రభాతవార్త:** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 వసంతాలను పురస్కరించుకోవడంతో గురువారం టీఎస్ యుటీఎఫ్ కార్యాలయం ఎదుట టీఎస్ యుటీఎఫ్ సీనియర్‌నాయకులు బక్కన్న జెండా ఆవిష్కరించారు. టీఎస్ యుటీఎఫ్ సీనియర్‌నాయకులు బక్కన్న, పెన్షన్ దారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రామన్ గౌడ్ మాట్లా డుతూ... ఐక్య ఉద్యమాల ఫలితంగా ఉపాధ్యాయులకు అనేక హక్కులు, సదుపాయాలు సాధించుకున్నామని, ఇంకా సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. హక్కులు అడుక్కుంటే రావని పోరాడితేనే వస్తాయని అన్నారు. సంఘ నిర్మాణం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శులు వెంకటేష్, తిమ్మప్ప, గంగన్న, వెంకటేష్, తిరుమలేష్, రాము, అయోధ్య రాముడు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న టీఎస్ యుటీఎఫ్ సీనియర్ నాయకులు బక్కన్న

## కాంగ్రెస్ హయాంలోనే గిరిజనులకు అధిక ప్రాధాన్యత

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి

**ఉప్పునుంతల, ఆగస్టు10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, బారాసా ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకట్ట అనంతరెడ్డి ఆరోపించారు. బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ ఆదేశాలతో మండలంలోని దేవదారికుంట తండాలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసి దినోత్సవం సందర్భంగా తండాలో నెలకొన్న సమస్యలు, బారాస చేస్తున్న మోసపూరిత వాగ్దానాలపై గిరిజనులతో చర్చించారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ హయాంలోగిరిజనులకు కల్పించిన రిజర్వేషన్లు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తుందని, గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం తండాలో గిరిజనులతో కలిసి బస చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డితో పాటు వైస్‌ఎంపిపి నేనావత్ వెంకటేష్, ఉపసర్పంచ్ జైపాల్ నాయక్, మాజీ సర్పంచ్ మాన్యనాయక్, తాలూకా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవిందుసింగ్, రతన్‌సింగ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు రాందాస్, జిల్లా నాయకులు రతన్‌సింగ్, మండల యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్ గౌడ్, దేవదారికుంట తండా యూత్ అధ్యక్షుడు మత్రు, వార్డు సభ్యులు భాస్కర్, శాంతి, నాయకులు సీమర్ల మల్లారెడ్డి, మదనాగుల తిరుపతయ్య, యాదయ్య, పర్వతాలు, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు మేకల రాంచంద్రయ్య, గిరిజనులు పాల్గొన్నారు.



దేవదారికుంట తండాలో పల్లెనిద్రలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

- ఇల్లు కాలిన బాధితులకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించిన మేఘారెడ్డి
- మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

**ఖిల్లాఘణపురం ,ఆగస్టు10, ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబం ఆపై అగ్ని ప్రమాదం జల్లాఘణపురం మండల కేంద్రానికి చెందిన మణెమ్మ అనే పేదరాలి ఇంటికి నిప్పు అంటుకుని పూర్తిగా కాలిపోయింది. పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా జల్లా ఘణపురం మండల కేంద్రంలో ఉదయపు నడక చేస్తు మండల కేంద్రంలో పర్యటిస్తున్న వనపర్తి నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి ఆ నిరుపేద కుటుంబానికి తనవంతుగా రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులు మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ఇల్లు కాలిపోయిన సంగతి తెలిసిన ఎవ్వరూ కూడా స్పందించలేదని మనసున్న మహారాజు మేఘారెడ్డి తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్థిక సహాయం అందించారని బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి

## ఎమ్మెల్యేను సన్మానించిన మైనార్టీ నాయకులు



**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని కొండాపురంకు చెందిన మైనార్టీ నాయకులు ఉర్దూఘర్ షాదీఖానా నిర్మాణం ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేసి 30 లక్షల నిర్మాణం చేయడానికి కేటాయించినందుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. సీఎం కెసిఆర్, మంత్రివర్యులు హరీష్‌రావు, కెటిఆర్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి, బిఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని మైనార్టీ నాయకుల తరపున తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్‌రెడ్డి, రాజేష్, నవీన్‌రెడ్డి, భీంరెడ్డి, పవన్, సర్దార్, అమీనాభి, హుస్సేన్‌చాంద్‌పాషా, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి



మంత్రికి విన్నవిస్తున్న అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు

**వనపర్తి టౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగులను, వీఆర్వో, వీఆర్ఏలను రెవెన్యూ నుండి ప్రక్షాళన చేసిన మాదిరిగానే, గత కొద్దికాలంగా రెవెన్యూ శాఖలో చాలీచాలని జీతంతో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్స్ కూడా పర్మి నెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లని మండల కంప్యూటర్ ఆపరేటర్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని కోరారు. అందుకు మంత్రి స్పందిస్తు సీసీఎల్ఏ హైదరాబాద్‌కు లెటర్ పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కంప్యూటర్ ఆపరేటర్స్ సంతోష్ చారి, రాజేష్, జ్ఞానేశ్వర్, దేవేందర్, దశరథం, కలెక్టరేట్ ఆపరేటర్స్ భీమయ్య, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు



డిపో మేనేజర్ వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రయాణించేందుకు బస్‌పాస్‌లు తీసుకునేందుకు వీలుగా జల్లాఘణపురం బస్టాండ్‌లో బస్ పాస్ కౌంటర్‌ను గురువారం డిపో మేనేజర్ వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ బస్సు పాసులు తీసుకోవడానికి వనపర్తి జిల్లాకు వెళ్లేవారు ప్రస్తుతం ఖిల్లాఘణపురంలో తీసుకోవచ్చని ఆయన తెలిపారు. సామాజిక కార్యకర్త కమ్మరి గోపి డిపో మేనేజర్ వేణుగోపాల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి, జడ్పీటీసీ సామ్య నాయక్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు భూమయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్ నాయక్, రాజశేఖర్, తిరుపతి నాయక్, బాబు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు సుభిక్ష పాలన

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం తిమ్మాజిపేట మంలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరికల్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు..భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారు జహంగీర్, జానిమియా, చాంద్‌పాషా, రహీమ్ పాషా, మన్సూర్, పవన్, మల్లేష్, శ్రీకాంత్‌లతో పాటు పలువురు నాయకులు చేరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిను పానుగంటి రాజుగౌడ్ కుమారుడు శివగౌడ్‌కు బోన్ క్యాన్సర్ రావడంతో క్యాన్సర్ వల్ల కుడి కాలు తొడ వరకు తొలగించడమైనది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రాజుగౌడ్‌ను కల్వకుర్తి గౌడ సంఘం సభ్యులు గురువారం పరామర్శించి రూ.12వేల ఆర్థిక సహాయం అందించారు. రాజుగౌడ్ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కార్వంగ శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్, పెద్దయ్య, నరేష్, రుక్కుల్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, రవిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## మాతృమూర్తికి ఘన నివాళి



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**వనపర్తి టౌన్, ఆగస్టు10, ప్రభాతవార్త:** వనపర్తి టౌన్ సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాసులు మాతృమూర్తి ఆవుల సవరమ్మ బుధవారం రాత్రి మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మృతురాలి నివాసానికి వెళ్లి ఆవుల సవరమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం గోపాల్‌పేట మండలం చెన్నారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులేందర్ మాతృమూర్తి గురువారం ఉదయం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆమె మృతదేహంపై పూలమాల లేసి నివాళుర్పించారు. రావుల చంద్రశేఖర్‌రెడ్డి వెంట నాగంకర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.రాములు, వనపర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, రాష్ట్ర ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ టీడీపీగౌస్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు సయ్యద్ జమీల్, ఏర్పుల రవియాదవ్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ దస్తగిరి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నందిమల్లరమేష్, హరుణ్ రషీద్, మహమ్మద్ వహీద్, హోటల్ బలరాం, బాలునాయుడు, కొత్తగొల్ల శంకర్ యాదవ్, చిట్యాల బాలరాజు, సయ్యద్, ఏర్పులచిన్నయ్యయాదవ్, బండారు గోపాల్, కొత్తకోట బాలయ్య నాయుడు, నాగవరం శ్రీనివాసులుయాదవ్, తెలుగుదేశ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎంఐఎం, బిఆర్ఎస్ దిష్టిబొమ్మ దహనం



ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీల దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న దృశ్యం

**ఉట్కూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** బిజెపి, ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్నిమండల కేంద్రాల్లో దళితులపై బిఆర్ఎస్, ఎంఐఎం గుండాల దాడులకు నిరసనగా బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయాలని మన రాష్ట్ర అధ్యక్షులు కొప్పుభాష పిలుపునిచ్చారు. అందులో భాగంగా గురువారం ఉట్కూర్ మండల కేంద్రంలో ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీల దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన గోపాల్ మాట్లాడుతూ ఎంఐఎం, బిఆర్ఎస్ గుండాల వల్లే ఈ రోజు దళితుడైన సోలంకి విజయ్ చనిపోయాడని అన్నారు. సోలంకి విజయ్ భార్యను ఎంఐఎం గుండాలు వేధిస్తే పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో విజయ్ తీవ్ర మనస్తాపానికి గురై తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని చనిపోయాడు. సోలంకి విజయ్ మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు భరత్, వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కురువఆశప్ప, ఎంపిటిసి సభ్యులు దొబ్బలి హనుమంతు, ఎస్సీ మోర్చా మండల ప్రధానకార్యదర్శి కొక్కు మల్లేష్, బిజెవైఎం నగర అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేస్తుందని, యుఎస్పిసి పిలుపు మేరకు ఈనెల 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో గోడపత్రికను విడుదల చేశారు. పిఆర్‌సి కమిటీ వేయాలని, ఐఆర్ మంజూరు చేయాలని సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, ఎన్ఈపీ 2020 రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని, దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ పెండింగ్ బిల్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. టీఎస్ యుటీఎఫ్, డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నేతలుయేసోఫ్, రవిప్రసాద్‌గౌడ్, కృష్ణయ్య, మద్దిలేటి, శ్రీనివాసులు, శివారెడ్డి, రాజారాం ప్రకాష్, వెంకటేష్, తిమ్మప్ప, బక్కన్న, వెంకటేశ్వర్లు, నారాయణ, నరసింహ, గంగన్న, శివరాజు, రాము, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కిట్ల పరిశీలన



**ఉప్పునుంతల, ఆగస్టు10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న క్రీడా ప్రాంగణంలో ఆటలు ఆడడానికి పంపిన క్రీడాకిట్లను గురువారం రైట్స్ లిమిటెడ్ నుంచి వచ్చిన ఇంజనీయర్ మహేష్, ఎంపిడిఓ కార్యాలయంలో ఉన్న స్పోర్ట్స్ కిట్లను పరిశీలించారు. ఆయనతో పాటు ఎంఎడిఓ లక్ష్మణ్‌రావు, ఇజిఎస్ ఎపిఓ ఉన్నారు.

## గృహలక్ష్మికి 3904 దరఖాస్తులు



గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,ఆగస్టు10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకానికి మూడు రోజులలో 3904 దరఖాస్తులు రావడం జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ 8,9,10 తేదీలలో ఆయా గ్రామాలనుంచి ప్రజల నుంచి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఇల్లులేని నిరుపేదలకుఖాళీ స్థలం ఉంటే గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణానికి గాను 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయంఅందిస్తుందని ఎంపిపి తెలిపారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియని దీనిపై ఎలాంటి అయోమయానికి గురి కావద్దని రెండో విడత కూడా ఉంటుందని ఆయన ప్రజలకు తెలిపారు. గురువారం కూడా ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో మీసేవ, నెట్ సెంటర్లు రద్దీగా మారాయి.

### మొక్కలు వేసిన చోట అవి లేకపోతే
## కొత్త మొక్కలు నాటేలా చూసుకోవాలి



**ఇటిక్యాల,ఆగస్టు 10 ప్రభాతవార్త:** మొక్కలు వేసిన చోట అవి లేకపోతే ఆ స్థలంలో కొత్త మొక్కలు నాటేలా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓ రాఘవ ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని హరిత హారం కార్యక్రమంలో భాగంగా వేముల గ్రామంలో రోడ్ల వెంట నాటిన మొక్కలను ఎంపిడిఓ రాఘవ పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1000ల కొరకు ప్రాణం తీయబోయారు?



గాయపడిన వ్యక్తి

**మక్తల్,ఆగస్టు 10 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం దాసరిదొడ్డి గ్రామానికి చెందిన గవినోల బాలరాజు అనే రైతు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో ఓఫర్టిలైజర్ దుకాణంలో కొంత మేరకు ఎరువులు మందులు కొనుగోలు చేసినట్లు వాటికి సంబంధించి డబ్బులు మొత్తం చెల్లించగా వాటికి అదనంగా వడ్డి రూపంలో 1200 రూపాయలు ఇవ్వాలని సదరు వ్యక్తి తరచు ఫోన్లు చేస్తుండడంతో సంబంధిత బాలరాజు ఇవ్వలేదని వారు దాసర్‌దొడ్డి గ్రామా నికి వచ్చి వారి కుమారునితో గొడవ పడిఫోన్ లాక్కొనివెళ్తుండగా తిరుమలా పూర్ గ్రామం సమీపంలో ఎదురు పడిన బాలరాజు ఫోన్‌ఎందుకు లాక్కు వెళ్తున్నావని ఒకరితో ఒకరు మాట్లాడే విషయంలో ఘర్షణపెరిగి కొత్తపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బాలరాజుపై దాడిచేసి తలకు,చేతికి వీపుపై గాయాలు చేశారు. తలకు బలమైన గాయంతో పడిఉన్న వ్యక్తిని అటుగా వెళ్లే కొంతమంది చూసి ఇప్పుడు మక్తల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు అనంతరం అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్‌కు తర లించినట్లు గ్రామస్తులు తెలిపారు. మక్తల్ పోలీసులు సంఘటనస్థలానికి చేరుకుని పూర్తి వివరాలను నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేసుకున్నట్లు తెలిపారు.

## ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే పల్లెనిద్ర

● యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్



శ్రీరంగాపూర్‌లో పల్లెనిద్రలో శ్రీనివాస్‌రాథోడ్, పూజారి వెంకటయ్య, కార్యకర్తలు

**లింగాల,ఆగస్టు 10 ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించినట్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రాథోడ్ అన్నారు. మండల పరిధిలోని బుధవారం రాత్రి శ్రీరంగాపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కోసంప్రతిఅంశాన్ని ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో పూజారి వెంకటయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచుపాడు మాజీ సర్పంచ్ కన్నుమూత



**ఉండవెల్లి,ఆగస్టు10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంచుపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వడ్డె శివశంకర్ కన్ను మూశారు. బుధవారం మధ్యాహ్నం ఉన్నట్లుండి పడిపోగా కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ యువ నాయకులు సర్పంచ్‌గా ఉన్నప్పుడు చేసిన మంచి పనులు మరువ లేనివని మంచి స్వభావం గల మనిషి అని తెలియజేశారు. ఆర్. కిశోర్, మాజీ సర్పంచ్ వడ్డె శివశంకర్అకాల మరణం తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలిపారు. కార్యక్రమంలో వి.సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ శేషన్‌గౌడ్, వార్తరిపోర్టర్ అబ్దుల్ నబీ, ఆనంద్, కృష్ణగౌడ్,సురేష్, విజయ్ పాల్గొన్నారు.

## నవాబ్‌పేట నూతన మండల తహసీల్దార్‌గా మల్లికార్జున్‌రావు

**నవాబ్‌పేట,ఆగస్టు 10 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండల తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మల్లికార్జున్‌రావు వచ్చారు. ఈ సందర్భంగా బంగ్లారవి వారిని ఘనంగా సన్మానించారు. వారివెంట ఎంంటిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, మైనార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్‌అలీ, రాష్ట్ర ఎస్టీ నాయకులు నీల్యానాయక్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు రమేష్‌గౌడ్, జంగన్న, నరంజి, రాములు పాల్గొని సన్మానించారు.



నూతన తహసీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# గ్రామ పంచాయతీలకు పూర్వ వైభవం

● స్వరాష్ట్రంలోనే మౌలిక వసతులు పారిశుద్ధ్యం మెరుగైంది ● రూ. 22 లక్షలతో నిర్మించిన రాజాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



రాజాపూర్‌లో నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 10 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చాక, గత తొమ్మిది ఏళ్లలో పల్లెలు పట్టణాల్లో మౌలిక వసతులు పెరిగాయని, ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులు మెరుగయ్యాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో రూ.22 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలను పంచాయతీలను పట్టించుకోలేదని, చెత్తాచెదారం పేరుకుపోయి రోగాల బారిన పడేవారని, అంటువ్యాధులు ప్రబలేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక ఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతివనం,హరితహారం, సెగ్రిగేన్ షెడ్లు, వైకుంఠధామాలు ఏర్పాటు చేసి పల్లెలకు సీఎం కెసిఆర్ జీవం పోశారని అన్నారు. ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనించాలని, ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా రూ.2.74 లక్షల విలువచేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మాగాంధి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఆవిష్కరించారు.

**కాంగ్రెస్ కరెంటు కష్టాలు మాకొద్దని కారెక్కుతున్న కాంగ్రెస్ శ్రేణులు...**

రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందనే కాంగ్రెస్ విధానాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీలోకి నిరంతరంగా వలసలు కొనసాగుతున్నాయి. నేడు బాలానగర్ మండలంలోని గుండెడ్ గ్రామానికి చెందిన ఇద్దరు వార్డు మెంబర్లు, తిరుమలగిరి గ్రామానికి చెందిన (10) మంది కాంగ్రెస్ నాయకులు స్థానిక మండల నాయకులు, డిసిఎంఎస్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జిసిసి ఛైర్మన్ వల్యానాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కరెంటు కష్టాల కాంగ్రెస్ పార్టీ మాకొద్దంటూ నినాదాలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# కుల వృత్తులను ప్రోత్సహించేందుకు లక్షరూపాయల గ్రాంట్

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 10 ప్రభాతవార్త:** షీలా గార్డెన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో గురువారం బిసి, ఎంబిసిలకు కులవృత్తుల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ వనజమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2500 దరఖాస్తులు రాగా వాటిలో ఐదు మండలాలకు సంబంధించి 300 చెక్కులు వచ్చాయని వాటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినెల నిరంతర ప్రక్రియలు జరిగే కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ నెలనెలా జరిగే ప్రక్రియ ద్వారా నిరుపేదలైన బిసిలకు కుల వృత్తుల ఆదరణ కోసం ముఖ్య మంత్రి చర్యలు తీసుకున్నారని ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. జిల్లాలో 2500 దరఖాస్తులకు గాను మొదటి విడతగా 300ల మందికి లక్ష రూపాయల చెక్కులు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కులవృత్తులలో ఆదరణ పెరిగి బలోపేతం అవుతా యని తెలిపారు. గతంలో కొందరు దరఖాస్తు చేసుకోగా 50 వేల రూపాయలు తీసుకున్నందున వారిని రిజెక్ట్ చేయడం జరి గిందని అన్నారు. చెక్కులు తీసుకున్న వాళ్లకు అధికారులు తనిఖీలు చేసి కులవృత్తులను ప్రోత్స హిస్తు న్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారి కృష్ణ మచారి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ అనసూయ,ఎంపిపిలు శ్రీనివాస్, నర్సప్ప, జడ్పీటిసిలు అంజలి రాములు, లావణ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, హాజరైన లబ్ధిదారులు

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

● ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ● చెన్నంపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

**లింగాల,ఆగస్టు 10 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో మంజూరై నిర్మించిన నూతన భవనాన్ని సర్పంచ్ రవిందర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ స్వరాష్ట్ర పాలనలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలనలో వినూత్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ప్రభుత్వానికి మనందరం రుణపడి ఉన్నామని ఆయన అన్నారు. మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి ప్రజల సౌకర్యార్థం కొరకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలు, గ్రామాల్లో ఎక్కడ చూసినా సిసి రోడ్లు నిర్మాణాలు, బిటి రోడ్లతో తండాలు సులభమైన ప్రయాణం మొదలగు నిర్మాణాలతో నూతన వైభవం వచ్చిందని అన్నారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, త్రాగునీరు వినూత్నమైన పథకాలతో పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామ పంచాయతీ నిధులు గ్రామ అభివృద్ధి కొరకు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ జంబుల హనుమంత్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య, జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నంపల్లిలో సర్పంచ్ రవిందర్‌తో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# దేశ సంపదపై సమాన హక్కు కల్పించాలి

**- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య**



ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పౌరులందరికీ ఉమ్మడి పౌరస్మృతి ఉండాలని మోడీ అంటు న్నారు కదా..అలాగే పేదలపై ప్రేమ ఉంటే దేశ సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేయాలని , సమాన హక్కులు కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. దేశంలో నేడు కేంద్రం నిత్యావసర ధరలు పెంచుతూ పన్నుల పేరుతో బారాలు మోపుతూ ప్రజల బతుకులను ఛిద్రం చేస్తుందన్నారు. అదే సమయంలో కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయాలు మాఫీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎప్పటిక్పుడు ఎండగడుతూ క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని బ్రిటీష్ పాలకులపైన స్వతంత్రం వచ్చాక మన పాలకులు పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి మోడీ సర్కార్ ఎవరని ప్రశ్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కావలి పరుశరాం, ఎండీ మున్నా, జంగయ్య, రామచంద్రయ్య, కృష్ణయ్య, జనార్దన్, శ్రీనివాస్, రాజునాయక్, యాదమ్మ, నాగయ్య, సాయిలు, రాములమ్మ, కాశమ్మ, బాలమణి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే చేరికలకు మూలం

**- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభి వృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధ న్‌రెడ్డి అన్నారు. గురువారం తిమ్మాజిపేట మంలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరికల్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభి వృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిం దని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు. .భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృ త్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారు జహంగీర్, జానిమియా, చాంద్‌పాషా, రహీమ్ పాషా, మన్సూర్, పవన్, మల్లేష్, శ్రీకాంత్‌లతో పాటు పలువురు నాయకులు చేరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న అభిమన్యు యువసేన సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం నర్సింగ్ తండా గ్రామ పంచాయతీలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దేపల్లి సత్తయ్య(43) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమన్యురెడ్డి బాధిత కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతి తెలిపి, రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించారు. గురువారం అభిమన్యురెడ్డి యువసేన సభ్యులు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. రూ.5వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్, వార్డు సభ్యులు లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు చెన్నయ్య, జంగయ్య, అంజయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ



పంచాయతీ భవనానికి భూమిపూజ చేస్తున్న అభిమన్యురెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి బోడగుట్టతండా గ్రామ పంచాయతీ భవనానికి ఎంపీటీసీ, బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి భూమి పూజ చేశారు. ఈమేరకు గురువారం రూ.20లక్షల నిధులతో చేపట్టిన నూతన పంచాయతీ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యానాయక్, అభిమన్యు యువసేన మండలాధ్యక్షుడు రామకృష్ణగౌడ్, ఉపసర్పంచ్ కాశన్న, నాయకులురాజూనాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్‌రెడ్డి, వార్డు సభ్యులు అంజమ్మ, శేఖర్, మోహన్‌దాస్, సుధాకర్, రామ్‌సింగ్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయకపోతే రోడ్డున పడతాం..

● 12న ఛలో హైదరాబాద్ తరలండి
● జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పోస్టర్ విడుదల చేసిన సనాతన బాలస్వామి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 10 ప్రభాతవార్త:** సీపిఎస్ కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు రోడ్డున పడే అవకాశముందని, పాత పెన్షన్ సాధన కోసం ఈ 12న హైదరాబాద్‌లోని నాంపల్లి గ్రౌండ్‌కు, ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలి రావాలని టిఎస్ సిపిఎస్ ఈయు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సనాతన బాలస్వామి అన్నారు. గురువారం జిల్లా ప్రధానాసుపత్రిలో ఛలో హైదరాబాద్ పోస్టర్ విడుదల చేశారు.

